
జమ్మికుంట: 13వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


జమ్మికుంట: 20వ వార్డులో మహిళకు బొట్టుపెట్టి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


వీణవంక: రామకృష్ణాపూర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న పాడి ప్రతీక్‌రెడ్డి-నిశిత దంపతులు, సర్పంచ్ సమ్మిరెడ్డి, నాయకులు

# కారు జోరు.. విపక్షాలు బేజారు

• నియోజకవర్గం ప్రచారంలో దూకుడు పెంచిన బీఆర్ఎస్ • గడపగడపకూ వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్న శ్రేణులు

జమ్మికుంట, నవంబర్ 25: మండలంలోని అన్ని గ్రామాల్లో.. మున్సిపల్ పరిధిలోని 30వార్డుల్లో కారు జోరు పెంచడంతో విపక్షాలు బేజారవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ దూకుడు పెంచింది. ఆ పార్టీ శ్రేణులు గడప గడపకూ వెళ్లి ఓటును అభ్యర్థిస్తున్నారు. ఎన్నికల సమయంలో అన్ని వర్గాల ప్రజల కోసం సీఎం కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ.. అందులోని అంశాలను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. అంతేకాకుండా కాంగ్రెస్, బీజేపీలను గెలిపిస్తే ఇబ్బందులు పడుతామని చెబుతున్నారు. బీఆర్ఎస్ అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ పెడుతున్నారు. ఇంటింటికీ అందుతున్న పథకాల తీరుతెన్నులను వివరిస్తున్నారు. బీఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని పేర్కొంటున్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ జెండా ఎగురడం ఖాయమని, మూడోసారి సీఎం కేసీఆరేనని స్పష్టం చేస్తున్నారు. ఉప ఎన్నికలో గెలిచిన బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పైసా పనిచేయని వైనాన్ని వివరిస్తున్నారు. దీంతో స్వచ్ఛందంగా ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతు పలుకుతున్నారు. బీఆర్ఎస్‌కే ఓటేస్తామని హామీ ఇస్తున్నారు. ఆయా ప్రచార కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలున్నారు.

**ఇల్లందకుంటలో..**

ఇల్లందకుంట, నవంబర్ 25: మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగింది. ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి మద్దతుగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఇక్కడ సర్పంచులు కంది దిలీప్‌రెడ్డి, రాజు, రాజిరెడ్డి, మల్లయ్య, మానసామహేందర్, వనమాలా వాసు, రజితావాసుదేవరెడ్డి, మొగిలి, వెంకటస్వామి, సరోజనానాగయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఉప్పుల తిరుపతిరెడ్డి, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ రామస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్లు కందాల కొమురెల్లి, ఉడుత వీరస్వామి, మాజీ సర్పంచ్ బుర్ర రమేశ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు కందాల విక్రమ్, తిరుపతిరెడ్డి, మహిపాల్, అభిలాష్‌రెడ్డి, నాయకులు రాంరెడ్డి, ఎల్లయ్య, రమేశ్, శ్రీనివాస్, వేణు, రాజబాబు, కౌశిక్, కుమారస్వామి, రత్నాకర్ తదితరులున్నారు.


హుజూరాబాద్‌టౌన్: 7వ వార్డులో ఓటు అడుగుతున్న కౌశిక్‌రెడ్డి చిన్నమ్మ భారతి, బీఆర్ఎస్ నాయకులు


హుజూరాబాద్‌టౌన్: నమూన ఈవీఎం చూపుతూ ప్రచారం చేస్తున్న పాడి శాలినీరెడ్డి

**హుజూరాబాద్‌లో..**

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 25: స్థానికంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి గత 15 ఏళ్లుగా ప్రజా సేవ చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఆయన సతీమణి శాలినీరెడ్డి, కుటుంబ సభ్యులు కోరారు. శనివారం పట్టణంలోని జమ్మికుంటరోడ్‌లో కౌశిక్‌రెడ్డి సతీమణి శాలినిరెడ్డి, 7వ వార్డులో కౌశిక్‌రెడ్డి చిన్నమ్మ భారతి, ఇప్పల్‌నర్సింగాపూర్‌లో కౌశిక్‌రెడ్డి చిన్నమామ పురుషోత్తంరెడ్డి స్థానిక కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి, సేవా గుణం కలిగిన బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి భారీ మెజార్టీతో అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, బీఆర్ఎస్‌వై నియోజకవర్గ కార్యదర్శి కొలిపాక అజయ్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వీణవంకలో..**

వీణవంక, నవంబర్ 25: హుజూరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయన కుటుంబ సభ్యులతో పాటు మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలు, 2023 బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను గడప గడపకూ వెళ్లి ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి, పాడి కౌశిక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక–తిరుపతిరెడ్డి, జడ్పీటీసీ మాడ వనమాల–సాధవరెడ్డి, వైస్ఎంపీపీ రాయిశెట్టి లత, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రఘుపాల్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గంగాడి తిరుపతిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా, మండలాధ్యక్షులు సంజీవ రెడ్డి, వీరారెడ్డి, సర్పంచులు నీల కుమారస్వామి, మేకల సమ్మిరెడ్డి, సుజాత, చదువు లక్ష్మి, పొదిల జ్యోతి, కాంతారెడ్డి, కోమల్‌రెడ్డి, పోతుల నర్సయ్య, రమేశ్, సారయ్య, ఎంపీటీసీలు జడల పద్మలత, నల్ల మమత, ఎలవేన సవిత, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపెల్లి మహేశ్, భూమయ్య, రవీందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వీణవంకలో బీఆర్ఎస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న పాడి కార్తీక్‌రెడ్డి, సర్పంచ్ నీల కుమారస్వామి, నాయకులు


ఇల్లందకుంట: లక్ష్మన్నపల్లిలో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


జమ్మికుంట: 8వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ బొద్దుల అరుణ-రవీందర్, బీఆర్ఎస్ శ్రేణులు

## దివ్యాంగుల జీవితాల్లో కేసీఆర్‌తోనే వెలుగులు

- బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి
- ఎన్నికల్లో ఒక్కొక్కరు ఐదు ఓట్లు వేయించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 25: గత ప్రభుత్వాలు దివ్యాంగులకు చేసిందేమీ లేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా రూ.4,016 పెన్షన్ ఇస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపారని హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి కొనియాడారు. శనివారం హుజూరాబాద్‌లోని వెంకటసాయి గార్డెన్‌లో మండలంలోని దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వస్తే పెన్షన్‌ను రూ.6,116 చేస్తామన్నారు. రానున్న రోజుల్లో దివ్యాంగుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. దివ్యాంగుల కోసం అన్ని విధాలా ఆలోచిస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని దివ్యాంగులు, పింఛన్‌దారులు తిరిగి కాపాడుకోవాలన్నారు. ప్రతి ఒక్క దివ్యాంగుడు ఒక సైనికుడిలా పని చేయాలని, బీఆర్ఎస్‌కు ఒక్కొక్కరు ఐదు ఓట్లు వేయించి గెలిపించాలని కౌశిక్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధికాశ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్ కల్లేపల్లి రమాదేవి, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ గొడిశాల పావనిగౌడ్, దివ్యాంగుల నాయకులు రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, తిరుపతి, తిరుపతిరెడ్డి, రాజు, సంధ్య, కరుణ, లక్ష్మితోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.


దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

## కేంద్ర బలగాల కవాతు

కమలాపూర్, నవంబర్ 25: మండలంలోని ఉప్పల్, వంగపల్లి గ్రామాల్లో కేంద్ర బలగాలు శనివారం కవాతు నిర్వహించినట్లు సీఐ సంజీవ్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో లాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కేంద్ర బలగాలతో కవాతు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఉప్పల్‌లో ఆర్టీసీ బస్టాండ్ నుంచి తెలంగాణ తల్లి విగ్రహం, జెండా ఏరియా నుంచి భీంపల్లి క్రాస్ రోడ్డు వరకు, వంగపల్లిలో కమలాపూర్–జమ్మికుంట రోడ్డు వెంట నడుచుకుంటూ ర్యాలీగా వెళ్లారు. ఎస్సైలు కరుణాకర్, సీమాఫర్వీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గీతాకార్మికుడి మృతి

కమలాపూర్, నవంబర్ 25: మండల కేంద్రానికి చెందిన గీతా కార్మికుడు చీకట్ల బుచ్చయ్య గౌడ్(56) శనివారం తాటిచెట్టు పైనుంచి పడి మృతిచెందాడు. ప్రమాదవశాత్తు కాలుజారీ కింద పడటంతో అక్కడికక్కడే మృతిచెందాడు.

## బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

కమలాపూర్, నవంబర్ 25: మండలంలోని కమలాపూర్, ఉప్పల్, అంబాల, శ్రీరాంలపల్లి, గూడూరు, శనిగరం, నేరెళ్ల, మర్రిపెల్లిగూడెం, మర్రిపెల్లి, గుండేడు, కన్నూరు, శంభునిపల్లి, దేశరాజ్‌పల్లి, కానిపర్తి గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందడంతో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని చెప్పారు. అంబాలలో వార్డు సభ్యుడు కుక్కల తిరుపతి, మాజీ సర్పంచ్ కెత్తె రవి, పార్టీ శ్రేణులు గులాబీ కండువాలతో ఇండ్లకు వెళ్లి కారుకు ఓటెయ్యాలని కోరారు.


అంబాలలో ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు